ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 03 నవంబరు, 2026 | పేజీలు :08

వరంగల్‌ను కరువు ప్రాంతంగా ప్రకటించాలి



వివరాలు మెయిన్‌లో...

ధాన్యం కొనుగోళ్లలో
జాప్యం సహించేది లేదు

ఎమ్మెల్యే చింతాప్రభాకర్



ప్రజాపక్షం /సంగారెడ్డి : రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతీగింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు. సదాశివపేట మండలం పెద్దాపూర్ రైతు వేదికలో, నందికంది పివిసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రా న్ని ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం సంగారెడ్డి మండలం నాగపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం సంగారెడ్డి నాగపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులందరికి సమాన ప్రాధాన్యత కల్పించాలని దళారి వ్యవస్థకు తావులేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరించాలని సూచించారు. ప్రతి క్వింటాల్ సన్నధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన రూ. 500 బోనస్‌ను తప్పనిసరిగా అందించాలని గతేడాదినుంచి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను సైతం వెంటనే రైతుల ఖాతాల్లో జమ చే యాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రైతుల ఎదుర్కొంటున్న విద్యుత్ పంట రుణాలు ఎరువులు కొరత వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్నీ బ్యాగులు, టార్పిలన్లు అందుబాటులో ఉంచడంతో పాటు ధాన్యం రవాణా ఎలాంటి జాప్యం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రైతు బాగుంటనే రాష్ట్రం ,దేశం, బాగుంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సకాలంలో అందేలా చూడాలని అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కొనుగోళ్ల ప్రక్రియలో అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాముగోపాల్, మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు అంజనేయులు ,చక్రపాణి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, సుదీర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, సుధాకర్, లక్ష్మారెడ్డి, సర్పంచ్ అశోక్, గౌడ్, రాజు ,మనీష్ గౌడ్ పిఎసిఎస్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

భవిత కేంద్రాల ద్వారా
భవిష్యత్ మార్చుకోవాలి

కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రజాపక్షం/ వరంగల్ : ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యాలను సాధించేలా భవిత కేంద్రాల ద్వారా నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సమ్మిళిత విద్యపై ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు, సంబంధిత వ్యక్తులకు వరంగల్‌లోని ఆకుతోట కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన, శిక్షణ కార్యక్రమం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహింగచా ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సత్యశారద హాజరై ప్రసంగించారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై పతకాలు సాధించిన దివ్యాంగ క్రీడాకారిణి దీప్తి జీవాంజిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దివ్యాంగ హక్కుల చట్టం2016 ప్రకారం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక జీవనం, ప్రజా సేవల్లో సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు. దివ్యాంగుల పట్ల ఉన్న అపోహలు, వివక్షను తొలగించి, సమాజంలోని అన్ని కార్యక్రమాల్లో వారిని భాగస్వాములను చేయాలని కోరారు. ఈకార్యక్రమ సమన్వయకర్త, ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ కట్ల శ్రీనివాస్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ బరుపాటి గోపి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజారెడ్డి, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ మహేష్ నాయక్, డిసిసిబి సెక్రటరీ కృష్ణమూర్తి, ప్లానింగ్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, ఏ ఎస్ఓ వేణుగోపాల్, జిల్లా సైన్స్ అధికారి సురేష్ బాబు, శ్రవణ్ కుమార్, కన్వీనర్లు నరసింహారావు, రామకృష్ణారెడ్డి, ప్రసాద్, కోకన్వీనర్లు కృష్ణారెడ్డి, పిన్నింటి బాలాజీరావు, అనుపమ, పరమేశ్వర్, రిసోర్స్ పర్సన్లు అనిల్ కృపాకర్, నరసింహస్వామి, శ్రీనివాస్, ప్రియాంక, మహేందర్, వరలక్ష్మి , వివిధ మండలాల ఎంఈఓలు, విద్యార్థుల వారి తల్లిదండ్రులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



కాళేశ్వర క్షేత్రానికి మహారాష్ట్ర సిఎస్

పుష్కర ఏర్పాట్లు, ఆలయ అభివృద్ధిపై పరిశీలన

కాళేశ్వర ఆలయ అభివృద్ధి పనులను ప్రశంసించిన మహారాష్ట్ర సిఎస్

ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం : మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజేష్ అగర్వాల్, గడ్చిరోలి జిల్లా కలెక్టర్ అవిశాంత్ పండా సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లోని ప్రసిద్ధ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు, దేవాదాయ శాఖ అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బాలాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం అభిషేక మండపంలో అర్చకులు వేదాశీర్వచనం అందించి, స్వామివారి శేష వస్త్రాలతో అతిథులను సత్కరించారు.

పుష్కర ఘాట్ పనులపై ఆరా

దర్శనం అనంతరం త్రివేణి సంగమం సమీపంలోని సరస్వతీ పుష్కర ఘాట్‌ను సందర్శించారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉం చుకుని భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లు, ఘాట్ల అ భివృద్ధి పనుల వివరాలను కలెక్టర్ రాహుల్ శర్మ వారికి వివరించా రు.





ఆలయ పునర్నిర్మాణ పనుల పరిశీలన

అనంతరం పునర్నిర్మాణంలో ఉన్న శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజేష్ అగర్వాల్, గడ్చిరోలి జిల్లా కలెక్టర్ అవిశాంత్ పండా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు

కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

ప్రజాపక్షం/హను–

మకొండ : ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని త్వరగా పరిష్కరించాలన్నారు. ప్రజావాణి అనేది ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని, దీనిపట్ల ఏ అధికారి కూడా నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌తో పాటు హనుమకొండ, పరకాల ఆర్‌డిఒకార్యాలయాలు, ఎంపిడిఒ కార్యాలయాల్లో నిర్వహించిన ఈనాటి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి 232 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డి ఆర్ డి ఒ మేన శ్రీను, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పంచాయితీ సిబ్బందికి రూ,15 లక్షల బీమా

ప్రజాపక్షం / వేలేరు : వేలేరు మండలకేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామపంచాయితీ సిబ్బందికి సోమవారం గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి ఒక్కొక్కరికి రూ,15లక్షల ప్రమాద భీమా కల్పిస్తూ వార్షిక ప్రీమియం చెల్లించడం జరిగింది. ఈ సంధర్భంగా సర్పంచ్ బిల్ల యాదగిరి మాట్లాడుతూ ఎన్నో ఏల్లుగా గ్రామపంచాయితీ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న వారికి ఎలాంటి ప్రమాద భీమా లేదనే ఉద్దేశంతోనే వారికి ఏదైనా సంఘటన జరిగితే సిబ్బంది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి విజయ,తపాలశాఖ అధికారి నవ్య,గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజపక్షం/తాడ్వాయి: యువత మత్తు పదార్థాలు, మద్యపానానికి దూరంగా ఉంటూ తమ బంగారు భవిష్యత్‌ను కాపాడుకోవాలని ఎస్సై జగదీష్ అన్నారు. మండల పరిదిలోని అంకంపల్లి గ్రామపంచాయతీ కౌశెట్టివాయి హ్యాబిటేషన్‌లో సోమవారం సర్పంచ్ ఇర్ప వెంకటేశ్వర్లు అధ్యక్షతన గ్రామస్తులకు నేర నియంత్రణ, సామాజిక రుగ్మతలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఉన్నత లక్ష్యాలు, ఉపాదిపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇర్ప వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చండీ హోమంలో పాల్గొన్న సినీ గేయ రచయిత చంద్రబోస్

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: వరంగల్ నగరంలోని గిర్మాజిపేట శ్రీ భవానీ సహిత శ్రీ శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రముఖ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో చండీ హోమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు రామచందర్‌రావు, ప్రధాన కార్యదర్శి రామా రాజేందప్రసాద్, ఆలయ సభ్యులు, ప్రధాన అర్చకులు గుండేటి రాజేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రజాపక్షం/ వరంగల్ : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 198 అర్జీలను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 69, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు 32, ఉపాధి శాఖ 12, లీడ్ బ్యాంక్ 12, రాగా ఇతర శాఖలకు సంబంధించి మరో 73 అర్జీలు అందినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్జీదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్, లీడ్ బ్యాంక్ ,ఉపాధి శాఖలకు సంబంధించిన సమస్యలతో పాటు వృద్ధుల తమ సమస్యల పరిష్కారం కోసం అధిక సంఖ్యలో అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు ఎల్. కిషోర్ కుమార్, వైవి గణేష్, డిఆర్‌వో విజయలక్ష్మి , జడ్పీ సీఈఓ వసంత, హౌసింగ్ పిడి శ్రీవాణి, డిఎంహెచ్‌ఓ డాక్టర్ రాజి రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ విశ్వప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.



చేరువును ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకొవాలి

నాయబ్ తహసీల్దార్‌కు ఫిర్యాదు

ప్రజాపక్షం / ఆత్మకూరు : మండలంలోని కటాక్షపూర్ చేరువు శిఖం భూమి కబ్జాకు గురవుతోందని, వందల ఎకరాల్లో విస్తరించి ఉన్న చేరువు శిఖం భూమిపై కొందరు భూ బకాసురుల కన్ను పడిందని, అధికారుల అండదండలతో యథేచ్ఛగా ఆక్రమించేందుకు తెగబడుతున్నారని హౌజుబుజుర్గ గ్రామ అఖిల పక్షం నాయకులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఆత్మకూరు మండల ప్రజావాణి కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ మమతకు అఖిల పక్షం నాయకులు వినతి పత్రం అందజేశారుఅలాంటి చెరువు శిఖం భూమిని కొందరు పట్టా భూమిగా మార్చేసి కొట్టేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చేరువులోకి దూసుకెళ్లి హద్దులు చెరిపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రెవెన్యూ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి: రెవెన్యూ యంత్రాంగం తక్షణమే స్పందించి కటాక్షపూర్ చెరువు శిఖం భూమిని కటాక్షపూర్ శివారు వరకు పూర్తిస్థాయిలో సర్వే చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో అఖిల పక్షం నాయకులు సయ్యద్ మౌల , ఎండి గఫూర్, నీల రవీందర్ ,షేక్ ఇమామ్, మార్క రజిని కుమార్, గుండె బోయిన బాలకృష్ణ,షేక్ హుస్సేన్, సయ్యద్ బషీర్, షేక్ సలీం పాషా, షేక్ కమాల్, ఉప్పరి మొగిలి, సయ్యద్ వలి, బొల్ల పెళ్లి సురేష్,హౌజ్ బుజుర్గు, కటాక్షపూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



ఓటరు నమోదుకు హెల్ప్‌డెస్క్ సేవలు

ప్రజాపక్షం/ములుగు: పట్టభద్రుల ఎంఎల్సీ ఓటర్ల జాబితాలో పేర్ల నమోదుకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం కోసం హెల్ప్ డెస్క్ సేవలను వినియోగించుకోవాలని తహసీల్దారు గిరిబాబు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం ముందు ఖమ్మం,..వరంగల్..నల్గొండ పట్టభద్రుల ఎంఎల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితా తయారీకి సంబంధించి ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దారు గిరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు హెల్ప్‌డెస్క్ ప్రక్రియను అవగాహన కల్పించేందుకు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దరఖాస్తు విధానం, ఓటర్ల జాబితాకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడంతో పాటు నమోదు ప్రక్రియపై సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులు అవసరమైన వివరాలను తెలుసుకొని, సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు ప్రసాద్, రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ రవీందర్, జూనియర్ అసిస్టెంట్ సర్దన్, జిపిఓలు, సిబ్బంది, పాల్గొన్నారు.



తెలంగాణ ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్‌గౌడ్ మృతి

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బచ్చన్నపేట పీఏసీఎస్ డైరక్టర్ వేముల లక్ష్మణ్‌గౌడ్ ఆత్మహత్య చేసుకుని మృతిచెందడం పట్ల జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఆయన సోమవారం కొన్నె గ్రామానికి చేరుకుని లక్ష్మణ్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే, కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



ప్లాంట్ నిర్మాణ సన్నాహాలను ఉపసంహరించుకోవాలి

డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్

ప్రజాపక్షం/ఎల్కతుర్తి : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో బీపీసీఎల్ (భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్) బాట్లింగ్ ప్లాంట్ నిర్మాణానికి అధికారులు చేస్తున్న సన్నాహాలను తక్షణమే విరమించుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్ పిఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ దండేపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 439లో మొత్తం 170 ఎకరాల 27 గుంటల ప్రభుత్వ భూమి ఉందని, 1992లో ఈ భూమిని 299 మంది నిరుపేదలకు పంపిణీ చేశారని అనిల్ కుమార్ తెలిపారు. భూమిలేని పేద కుటుంబాలకు ఆందోళన కలిగిస్తోందన్నారు.భూమిలేని పేదలకు పంపిణీ చేసిన భూములను వారి నుంచి దూరం చేసే చర్యలకు ప్రభుత్వం పాల్పడకూడదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామెర లక్ష్మణ్, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి నిమ్మల మనోహర్, బి కె యం యు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గడ్డం రాజనర్సు, రేణిగుంట్ల సాంబయ్య, గడ్డం సంధ్య, జాజాల సరోజన, జన్ను లింగయ్య, మారుపాక సంపత్, గడ్డం పూల, అజయ్ పాల్గొన్నారు.



ఎఎస్ఆర్ కేఫ్‌ను ప్రారంభించిన ఎసిపి

ప్రజాపక్షం/కమలాపూర్: కమలాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో టీవి 5 రిపోర్టర్ గట్టు రఘుకు చెందిన ఏఎస్ఆర్ కేఫ్, జిరాక్స్ సెంటర్ ను కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ... కమలాపూర్ పోలీస్ స్టేషన్, మండల అభివృద్ధి కార్యాలయం, గ్రామపంచాయతికి సమీపంలో కేఫ్ ఏర్పాటు చేయడం వల్ల ఆ ప్రాంతానికి వచ్చే వ్యక్తులకు ఎంతో ఉపయోగపడుతుందని రఘును ఆయన అభినందించారు. అదే విధంగా యువత చెడు మార్గంలో వెళ్ళకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునే విధంగా జీవన శైలిని అలవర్చుకుని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువత బానిసలు కావద్దని, దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఆధారపడి ఉందని అన్నారు. శాంతి మార్గంలోనే యువత ప్రయాణించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి గుండె బాబు, కమలాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ మధు, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తపుటం ఝాన్సీ రాణి రవీందర్, వంగపల్లి గ్రామ సర్పంచ్ నకిర్త రాజు, ఉప్పల్ గ్రామ సర్పంచ్ మొండెద్దుల రమ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్, పాత్రికేయ మిత్రులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి పట్టణ ఎమ్మెల్సీ ఇంచార్జీలు గోనె యువరాజు, రాయిడి దుష్యంత్ రెడ్డి అన్నారు. నర్సంపేట ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 1వ వార్డు మాదన్నపేటలో ఓటర్ నమోదు కార్యక్రమాన్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతకు నెలకు 4వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మాట తప్పిందని, సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు నోటిఫికేషన్ ఇస్తామని చెప్పి మోసం చేసిందని అందుకు రాబోయే గ్రాడ్యూయేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి కడారి కుమారస్వామి, 26వ వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవిశ్రీనివాస్, పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డిలు, పార్టీ అధ్యక్షుడు పెసరు శ్యాంరాజ్యం, యువజన విభాగం పట్టణ కార్యదర్శి నాయిని వేణుచంద్, ఉపసర్పంచ్ మారపాక నరసయ్య, యూత్ అధ్యక్షుడు పుట్ట విక్రమ్, సోషల్ మీడియా ఇంచార్జ్ రావుల రాకేష్, యూత్ సభ్యులు సురేందర్, నర్ర రాజు, కొప్పు లోకేష్, రమేష్, కుమార్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు

ప్రజాపక్షం/జనగామ టౌన్: తెలంగాణ మోడల్ స్కూల్ కొడకండ్లలో ఐఐటీ, జేఈఈ, నీట్ శిక్షణకు పార్ట్‌టైమ్ అతిథి అధ్యాపకుల (06) నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు, అర్హులు, అనుభవం కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థుల తమ బయోడేటా, విద్యార్హత ధ్రువపత్రాలు, అనుభవ ధ్రువ పత్రాలు, ఇతర సంబంధిత పత్రాల ప్రతులతో కూడిన దరఖాస్తులను సమర్పించాలన్నారు. డెమో క్లాసులు, ఇంటర్వ్యూ తేదీ, వేధిక వివరాలు అర్హులైన అభ్యర్థులకు ప్రత్యేకంగా తెలియజేయబడతాయన్నారు.

బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని పట్టభద్రుల బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎర్రబెల్లి వినయ్ రావు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పరిధిలోని పౌరుడై ఉండాలని ఈ నెల 6లోపు పట్టభద్రులు ఓటు నమోదు చేసుకుని కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించాలన్నారు. పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించబడుతుందని గ్రాడ్యుయేట్స్ సద్వినియోగం చేసుకోవాలన్నారు.



‘సర్’ ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

సుదర్శన్‌రెడ్డి

ప్రజాపక్షం/జనగామ : సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్ 2026)ను పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్‌రెడ్డి సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ జా, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ పాల్గొన్నారు. ఎన్నికల అధికారి సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి పలు సూచనలు చేశారు. జాబితాలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణంగా పరిశీలించాలని, గైర్హాజర్, చిరునామా మార్పు, మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్ల వివరాలను ఆధారాలతో ధృవీకరించాలన్నారు. డిలీషన్ జాబితాలో ఉన్న ప్రతి ఓటరు వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని , పేరు తొలగించడానికి గల కారణాలు, అందుకు సంబంధించిన ఆధారాలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఫారం 6 ద్వారా కొత్త నమోదుకు వచ్చిన ధరఖాస్తులు ఫారం / ద్వారా వచ్చిన అభ్యంతరాలు, ఓటరు పేరు తొలగింపునకు సంబంధించిన అభ్యర్థనలు, ఫారం 8 ద్వారా వచ్చిన చిరునామా మార్పులు, ఓటర్ల వివరాల సవరణలు, ధరఖాస్తుల పరిష్కార స్థితిని నిరంతరం సమీక్షించాలన్నారు. ఓటరు జాబితాలో పేరు చేర్పులు, తొలగింపు మార్పులకు సంబంధించి అధికారులు తీసుకునే ప్రతి నిర్ణయానికి స్పష్టమైన కారణాలు తెలియజేస్తూ స్పీకింగ్ ఆర్డర్లు జారీ చేయాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ 2026 ప్రక్రియకు సంబంధించి సవరించిన షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో 26 నవంబర్ 2026 తేదీలోగా నోటీసులు జారీ, విచారణలు, క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘనపూర్ ఆర్డీఓలు గోపిరాం, కిరన్ ప్రకాష్, ఎన్నికల విభాగం సూపరిండెంట్ శ్రీధర్ తదితరులుపాల్గొన్నారు.

టెన్నీకాయిట్ జాతీయ స్థాయికి ఎంపికైన నవ్య

ప్రజాపక్షం/చిట్యాల: టెన్నీకాయిట్ జాతీయ స్థాయి పోటీలకు చిట్యాల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల విద్యార్థిని జి నవ్య ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం వెన్నెల, పిఇటికే శారద తెలిపారు. అక్టోబర్ 10న ఎల్‌బి స్టేడియం అంబర్‌పేట్‌లో జరిగిన జూనియర్ టెన్నీకాయిట్‌లో ప్రతిభ కనబరి చి జాతీయ స్థాయిలో జమ్ము కాశ్మీర్‌లో ఆడుతున్నందున కళాశాల ప్రిన్సిపాల్ గొల్కొండ బిక్షప తి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ మాలతి లత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ శారద, ఉపాధ్యాయిని బృందం హర్షం వ్యక్తం చేశారు.



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు: కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రజాపక్షం/భూపాలపల్లి : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 78 అర్జీలు అందినట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చే అర్జీదారుల సమస్యాకాన్ని నిలబెడుతూ, బాధితుల సమస్యలను పరిశీలించి వారంలోగా తగిన చర్యలు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. స్వీకరించిన ప్రతి అర్జీని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేయడం జరిగిందని, అర్జీలపై తీసుకున్న చర్యలు మరియు పరిష్కార స్వభావాన్ని తప్పనిసరిగా ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పరిష్కారంలో నిర్లక్ష్యం వహించినా లేదా జాప్యం చేసినా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలక అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్ఓ వసంత కుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం: కలెక్టర్



ప్రజాపక్షం/భూపాలపల్లి: హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణలో ఇప్పటివరకు సాధించిన ప్రగతిని కొనసాగిస్తూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాను సురక్షిత ప్లస్ స్థాయికి తీసుకెళ్లేలా అధికారులు, వైద్య సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. వ్యాధి నియంత్రణకు మరింత పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా 95:95:95 లక్ష్యాలను సాధించి జయశంకర్ భూపాలపల్లి జిల్లా సురక్షిత జిల్లాగా గుర్తింపు పొందినట్లు అధికారులు వివరించారు. ఈ లక్ష్యాల సాధనకు విశేషంగా కృషి చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, కార్యక్రమ అధికారిణి, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను కలెక్టర్ శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్సతో పాటు బాధితులకు అవసరమైన వైద్య సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు సాధించిన విజయంతో సంతృప్తి చెందకుండా మరింత బాధ్యతతో పని చేయాలని, జిల్లాను సురక్షిత ప్లస్ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన అన్ని శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పని చేస్తూ హెచ్ఐవీ, ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, దిశ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సారయ్య, డీఎంవీడీఓ సాయి, ఐసీటీసీ సలహాదారు రమేష్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంగపేటలో స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ

తహసీల్దార్ తోట రవీందర్



ప్రజాపక్షం/మంగపేట : మంగపేట మండల కేంద్రం లోని డిఆర్ సేల్స్ డిపో వద్ద సోమవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక తహసీల్దార్ తోట రవీందర్ ప్రభుత్వ అధికారుల సమక్షంలో రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమం, ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలనే ఉద్దేశంతో వాటిని ప్రజల గడపగడపకు చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే సన్న బియ్యం పంపిణీతో పాటు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, కొమరగిరి సామ్రాజ్యం, మున్నా డాక్టర్ శ్రీనివాస్, బచ్చలకూరి ప్రసాద్, చాద శేఖర్, రేషన్ కార్డుదారులు పాల్గొన్నారు.

మెడికల్ షాపులపై డ్రగ్ ఇన్స్‌స్పెక్టర్ మెరుపుదాడులు



ప్రజాపక్షం/చిట్యాల: మండల కేంద్రంలోని మెడికల్ షాప్‌లపై డ్రగ్ ఇన్స్‌పెక్టర్ పావని మెరుపుదాడులు నిర్వహించారు. చిట్యాల మండల కేంద్రంలో సోమవారం తిరుమల మెడికల్ షాప్‌లో డ్రగ్ ఇన్స్‌స్పెక్టర్ పావని ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో గవర్నమెంట్ మందులు, శాంపిల్స్ సంబంధిత సరైన పత్రాలు, నార్కోటిక్, డ్రగ్స్, అబార్షన్ కిట్స్ తదితర మెడిసిన్‌పై మెడికల్ షాపులో సోదాలు నిర్వహించారు. ఏమైనా సమాచారం ఉంటే చెప్పాలని విలేకరులు డ్రగ్ ఇన్స్‌పెక్టర్ ను కోరగా డ్రగ్ ఇన్స్‌స్పెక్టర్ ఎలాంటి సమాధానం లేకుండా వెళ్ళిపోవడంలో అంతర్యం ఏమిటని మండల ప్రజల్లో విమర్శలకు తావిస్తుంది. మండలంలోని మెడికల్ షాపులలో అసలు ఏం జరుగుతుంది! డ్రగ్ ఇన్స్‌పెక్టర్ సమాధానం లేకపోవడం పట్ల ఎన్నో అనుమానాలతో విమర్శలకు తావిస్తోంది. షాపులలో ఎలాంటి కల్తీ మందులు, ఎక్కువ రేట్లపై అమ్మకాలు నివారించడంలో సంబంధిత పై అధికారులు విఫలమవుతున్నారని, ఇప్పటికైనా సరైన పక్క సమాచారాలు ఇవ్వాల ని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ సోదాలలో స్థా నిక ఎస్ఐ పోచంపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి దూడలకు నట్టల నివారణ మందు పంపిణీ

ప్రజాపక్షం/రఘునాథపల్లి : ఈనెల 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు మండలం లోని అన్ని గ్రామాల్లో దూడలకు నట్ట ల నివారణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ ఆసిఫా తెలిపారు. సోమవారం మండలంలోని కోమల్ల గ్రామంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఆసిఫా ఆధ్వర్యంలో నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ వల్లాల అశోక్ పాల్గొని దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో రేపు కలెక్టర్ కప్ క్రీడా పోటీలు

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: జఫర్‌గఢ్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవంబర్ 3, మంగళవారం రోజున మండల స్థాయి కలెక్టర్ కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి మంగు జయప్రకాశ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రం లోని మండల వనరుల కేంద్రంలో వివిధ క్రీడా పోటీల నిర్వహణ కమిటీలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈఓ మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ, గత వారం రోజులుగా మండలంలోని వివిధ పాఠశాలల్లో పాఠశాల స్థాయి ఎంపికలు నిర్వహించి, చెస్, క్యారమ్స్, బ్యాడ్మింటన్, యోగాసనాల విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పోటీలు అండర్14, అండర్17 విభాగాల్లో నిర్వహించి ప్రతిభావంతులైన క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వివరించారు. పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని కమిటీల సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు ఆకుల సాయిలు, భూక్యా వంశీకృష్ణ, హరిత, శిరం శెట్టి శ్రీధర్, తాళ్లపల్లి మహాలక్ష్మీ, రాజు, శ్రీనాథ్, రోజా కుమారి, శ్రీలత, చందా సాంబరాజు, ఉపాధ్యాయులు పిట్టల మహేందర్, నక్క కుమార్, వేణుగోపాల్, శ్రవణ్ కుమార్, మాల్యా, ఆకుల సృజన, సీఆర్పీలు పుట్టా స్వామి, మామిడాల శివకృష్ణ, బక్కం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండ

ప్రజాపక్షం/మహాదేవపూర్; ముఖ్యమంత్రిసహాయ నిధి అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుండాలకు అండ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కం అశోక్ అన్నారు.సోమవారం మండలంలోని బెగ్లూర్ గ్రామంలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేక బ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చే స్తామని అన్నారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తమ లక్ష్యమని,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని అన్నారు.

దూడల ఎదుగుదలకు నట్టల నివారణ మందులు తప్పనిసరి

ప్రజాపక్షం/కాటారం: దూడల ఎదుగుదలకు నట్టల నివారణ మందులు తప్పనిసరి అని పశు వైద్యుడు రమేష్ అన్నారు.సోమవారం మండలంలోని కాటారం,గొల్లవాడ,గారెపల్లి గొల్లవాడ,బొమ్మనవాడ,గంటవాడ,కొత్తపల్లి గ్రామాల్లో ఆరు నెలల లోపు దూడలకు నట్టల నివారన మందుల పంపిణీ కార్యక్రమంల నిర్వహించారు.ఈ సందర్భంగా దూడలకు ందులు త్రాగించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దూడల పేగల్లో నట్టలు ఉండటం వల్ల ఎదుగుదల మందగించడం,రక్తహీనం,నీరసం,వంటి సమస్యలు తలెత్తుతాయని అన్నారు.దూడల వయస్సు బరువును బట్టి పశువైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సంర్పంచ్ పంతకాని సడవలి,వార్డు సభ్యుడు రవి పశువైద్య సహాయకుడు రాజశేఖర్,ఓఎస్‌లు సుల్తానా బేగం,రాజబాబు,పశుమిత్ర నజీమా,గోపాల మిత్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు

ప్రజాపక్షం / నడికూడ : నడికూడ మండల పరిధిలోని కంఠాత్మకూర్ గ్రామంలో పట్టభద్రుల ఓటరు నమోదు క్యాంపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్హులైన పట్టభద్రుల నుండి క్లస్టర్ ఇన్‌చార్జ్ గుడికందుల శివ ఆధ్వర్యంలో ఓటరు నమోదు చేశారు.ఈసంధర్భంగా శివ మాట్లాడుతూ గ్రామంలో నవంబర్ 2023 లోపు డిగ్రీ,దానికి సమానమైన విద్యార్హత కలిగిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జీలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, యూత్‌నాయకులు పాల్గొన్నారు.

క్రిమి సంహారక మందు తాగి ఒకరు మృతి

ప్రజాపక్షం /వేలేరు : వేలేరు మండలకేంద్రానికి చెందిన మాడిశెట్టి జగదీశ్వరయ్య తండ్రి గుండయ్య 85 సంవత్సరాలు తనభార్య మరణం తరువాత ఒంటరి తనం అనుభవిస్తూ వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ తేది 29,10,2026 రోజున క్రిమిసంహారక మందు తాగగా చికిత్స నిమిత్తం ముల్కనూర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ 01,11,2026 రోజున మృతిచెందగా అతని చిన్న కుమారుడైన మాడిశెట్టి సురేష్ వేలేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి అతని తండ్రి మృతదేహానికి పంచనామా చేసి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు.

పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి ఘన స్వాగతం



ప్రజాపక్షం/నెక్కొండ: నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్సీఇన్‌చార్జిగా తొలిసారిగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలానికి విచ్చేసిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు కొమ్ము రమేష్ యాదవ్, బిఆర్ఎస్ నాయకుడు, ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు తాటిపల్లి శివకుమార్ శాలువా కప్పి సత్కరించి సమావేశానికి ఆహ్వానించారు.

నెక్కొండలో గులాబీ బ్యానర్ల సందడి

ప్రజాపక్షం/నెక్కొండ: ఎమ్మెల్సీ ఎన్నికల వ్యూహాలపై చర్చించడంచేందుకు నెక్కొండ మండలంలో సోమవారం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో గులాబీ శ్రేణుల్లో బ్యానర్ల సందడి నెలకొంది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పోటీ పడి ప్రధాన రహదారులు, కూడళ్లో భారీగా బ్యానర్లు ఏర్పాటు చేశారు. పార్టీ పట్ల తమ విధేయతను చాటుకోవడంతో పాటు నాయకుల దృష్టిలో పడేందుకు ఎవరికి వారు బ్యానర్లతో హడావుడి చేయడం స్థానికంగా ఆసక్తికరంగా మారింది.

ప్రజల ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు

ఎస్పి సిరిశెట్టి సంకీర్త్



ప్రజాపక్షం/భూపాలపల్లి: ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి, చట్ట పరిధిలో తక్షణ పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పి ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని మొత్తం 13 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుపై శ్రద్ధగా స్పందిస్తూ సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీ లు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా పోలీస్ శాఖ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు పోలీస్ శాఖపై నమ్మకంతో ముందుకు వచ్చి తమ సమస్యలను తెలియజేయాలని కోరారు. ప్రజలకు నిష్పక్ష పాతంగా, పారదర్శకంగా, సత్వర పోలీస్ సేవలు అందించేందుకు భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ స్పష్టం చేశారు.

స్వేరో సమ్మేళనానికి తరలిరావాలి



ప్రజాపక్షం/ఖానాపురం: హన్మకొండలో ఈ నెల 22న నిర్వహించనున్న స్వేరో ఆత్మీయ సమ్మేళనానికి స్వేరోలు భారీ సంఖ్యలో తరలిరావాలని నియోజకవర్గ కోకన్వీనర్ జెర్రిపోతుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం ఖానాపురం మండల కేంద్రంలో సమ్మేళనానికి సంబంధించిన గోడపత్రికను ఆయన మండల కన్వీనర్ నేలమారి నాగరాజు, కోకన్వీనర్ గోవిందు రాంబాబు, స్వేరోలు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నెల 22న హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో జరిగే సమ్మేళనానికి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. అక్షరం, ఆరోగ్యం, ఆర్థిక, ఆత్మగౌరవం అనే స్వేరో భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, సామాజిక చైతన్యాన్ని విస్తరించాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్వేరోలు, ఆర్ఎస్పి అభిమానులు, కుల సంఘాలు, బహుజన, శ్రామికవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాశరావు, మహాలక్ష్మి వెంకట్రాం నర్సయ్య, సర్పంచ్ దాసరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ పట్టభద్రుడూ ఓటరుగా నమోదు కావాలి

ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్..ఖమ్మం..నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ, శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఓటరు నమోదుకు కేవలం నాలుగు రోజులే గడువు ఉన్నందున ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులకు సూచించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, వైద్యులు, ఇంజనీర్లు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో పాటు ఇతర పట్టభద్రులను కలిసి ఓటు నమోదు ప్రాధాన్యతను వివరించాలన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ నాయకుడు స్వర్గీయ పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు. ఉద్యోగుల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ సభ్యుడు గట్టిక అజయ్ కుమార్, ఎస్‌కె అబ్జుల్ నబీ, సీనియర్ నాయకులు, సరోజన, హరికిషన్, క్లస్టర్ బాధ్యులు, సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జిలు, యువజన, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

చిల్లర కాంటాలతో పత్తి రైతులకు దళారుల దోపిడీ



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: గ్రామాల్లో చిల్లర కాంటాలను అరికట్టి పత్తి రైతులను మధ్య దళారుల దోపిడి నుండి కాపాడాలని అఖిల భారత రైతు సమాఖ్య(ఎఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. పత్తి క్వింటాల్‌కు రూ.12వేల కనీస మద్దతు ధర ప్రకటించాలని కోరారు. ఎఐకెఎఫ్‌రాష్ట్ర ప్రతినిధి బృందం గురువారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకుంది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా పత్తి సాగు విస్తీర్ణం, దిగుబడులు తగ్గాయని, రాష్ట్రంలోనూ 49లక్షల ఎకరాల్లో పంట సాగు చేసినప్పటికీ ఎకరాకు నాలుగైదు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పత్తికి డిమాండ్ పెరగాల్సి ఉండగా ధరలు తగ్గించడం అన్యాయమన్నారు. వాహనాల్లో తీసుకొచ్చిన పత్తికి మార్కెట్‌లో ధర నిర్ణయించినా బయట తూకం వేయడం, బరువులో కోత విధించడం అన్యాయమన్నారు. గ్రామాల్లో మధ్య దళారులు మార్కెట్ ధర కంటే తక్కువగా కొనుగోలు చేస్తూ, తూకాల్లోనూ మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చిల్లర కాంటాలను నిలిపివేయాలని, ధరల వ్యత్యాసాన్ని తొలగించి జెండా పాటను రైతులందరికీ వర్తింపజేయాలని కోరారు. మార్కెట్‌కు వచ్చే రైతులు, కార్మికులకు నాణ్యమైన ఉచిత భోజన సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మార్కెట్ చైర్మన్ ఎర్ర ప్రియాంక, కార్యదర్శి నిషాని శ్రీనివాస్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి, కుసుంబ బాబురావు, రాష్ట్ర నాయకులు సింగతి సాంబయ్య, జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్, వంగల రాగసుధ, గడ్డం నాగార్జున, ముర్కెర రామస్వామి, మాస్ సావిత్రి, మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య, ఎఐకెఎఫ్ జిల్లా నాయకులు ఐతం నాగేష్, మహమ్మద్ ఉస్మాన్, మంద భద్రయ్య, గోనె రామచంద్రు, రైతులు పాల్గొన్నారు.

'నడికూడ'ప్రజావాణిలో ఒకటే వినతి పత్రం

ప్రజాపక్షం / నడికూడ : నడికూడ మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఎంపిఒ మార్గవి రెడ్డి,తహశీల్దార్ రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన కార్యక్రమానికి 15 మంది అధికారులకు గాను 12 హాజరు కాగా 3 గైర్హాజరయ్యారు.మూడు గంటల సమయంలో కేవలం ఒక్క వినతి పత్రం మాత్రమే అందిందని అదికూడా రెవెన్యూ శాఖ నుండి సర్టిఫికెట్ దృవీకరించి తొందరగా ఇవ్వాలని కోరుతున్నట్లు ప్రజావాణిలో అందజేసిన వినతి పత్రం అని తెలిపారు.కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

సెల్ టవర్ నిర్మాణం ఆపాలని సర్పంచ్ వినతి

ప్రజాపక్షం/ఖానాపురం: మండల కేంద్రంలోని ఐదవ వార్డులో సెల్ టవర్ నిర్మాణాన్ని చేపట్టవద్దని కోరుతూ వార్డు ప్రజలు గ్రామ సర్పంచ్ దాసరి రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. వార్డులోని ఓ ఇంటి స్థలంలో సెల్ టవర్ ఏర్పాటు చేసేందుకు యజమాని సన్నాహాలు చేస్తుండడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. జనావాసాల మధ్య టవర్ నిర్మాణం చేపట్టడం వలన రేడియేషన్ ప్రభావంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల మధ్య కాకుండా జనావాసాలకు దూరంగా టవర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ఎల్‌నినో ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మరో సమస్యను తెచ్చి పెట్టవద్దని పేర్కొన్నారు. తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా నిర్మాణం చేపడితే పెద్దయెత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో బొప్పిడి రంగారావు, హరీష్, యాకాంతం కుమార్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

తీసుకున్న అప్పు తిరిగి ఇవ్వడం లేదని బ్రెయిన్ స్ట్రోక్‌తో వ్యక్తి మృతి

ప్రజాపక్షం/రాయపర్తి: వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తీర్మాలాయపల్లి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. అప్పు తీసుకున్న వ్యక్తి సంవత్సరాలు గడుస్తున్నా తిరిగి ఇవ్వడం లేదని మనస్తాపంతో ముద్రబోయిన ముత్తయ్య(75) అనే వ్యక్తి బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గజవెల్లి అనంత ప్రసాద్‌కు ముద్రబోయిన ముత్తయ్య 2లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చాడు. ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని ముత్తయ్య అడుగుతున్న గజవెల్లి అనంత ప్రసాద్ కాలయాపన చేస్తూ వచ్చాడు. దీనితో మనస్థాపానికి గురైన ముత్తయ్య బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన హైదరాబాద్‌లోని గాంధీ హాస్పటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ ముత్తయ్య ఆదివారం మరణించాడు. దీనితో ఆగ్రహానికి గురైన కుటుంబ సభ్యులు మృత దేహాన్ని అప్పు తీసుకున్న మాజీ సర్పంచ్ అనంత ప్రసాద్ ఇంటి ముందు వేసి ఆందోళన చేపట్టారు. తన తండ్రి మరణానికి కారణం మాజీ సర్పంచ్ కారణం అని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

మృతులు కుటుంబాలు పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

ప్రజాపక్షం/జఫర్‌గడ్: జఫర్‌గడ్ మండల కేంద్రంలో చిలుకూరు కృష్ణమూర్తిగ అనారోగ్యంతో మరణించినందున వారి పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. అనంతరం వారికి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 ఆర్థిక సాయం చేయడం జరిగింది. అనంతరం వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రభుత్వం తరపున అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగింది. వారి తో పాటు మాజీ సర్పంచ్ మొగిలిపాక నర్సింగం, మాజీ ఎంపీటీసీ జ్యోతి రజిత యాకయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సారంగపాణి, మంచాల అనిల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లందుల బాబు, నాయకులు పట్టపురి దాసు, మామిడి సుధాకర్, సాకి సాంబయ్య, సాకి సాంబయ్య (ఆటో) ఎండి.ఉమేర్, చేదులు సాంబయ్య, సాకి లింగస్వామి, సాకి వెంకట స్వామి, సాకి నర్సింగం, అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిదులు, ముఖ్య నాయకులు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

మంగపేట నూతన ఎస్ఐగా మధుకర్

ప్రజాపక్షం/మంగపేట : మంగపేట మండల నూతన ఎస్ఐ గా బుదర్తి మధుకర్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహించిన టీవీఆర్ నూరి ములుగు క్రైమ్ బ్రాంచ్ కి బదిలీ కావడంతో ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్ లో సెకండ్ ఎస్ఐ గా విధులు నిర్వహించిన బి.మధుకర్ ని మంగపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా నియామకం చేశారు. సోమవారం ఎస్ఐ బి.మధుకర్ బాధ్యతలు తీసుకున్నారు.

బిట్స్ పాఠశాలలో గోవిజ్ఞాన పరీక్షలు

ప్రజాపక్షం/ములుగు: గోసేవా విభాగం తెలంగాణ వారి ఆధ్వర్యంలో బిట్స్ పాఠశాలలో గోవిజ్ఞాన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశీయ ఆవుల ప్రాముఖ్యత, ఏ2ఏ పాల విశిష్టత, గోమయం, గోమూత్రం సంప్రదాయ ఉపయోగాలు, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శ్రీ నామాల చంద్ర మౌళి మాట్లాడుత జిల్లా, రాష్ట్ర స్థాయిలో పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి రూ.1లక్ష, రూ.50వేలతో పాటు ప్రత్యేక బహుమతులు అందజేస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ ఎండి ముజీజ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో గోవుల ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందిస్తాయని అన్నారు. దేశీయ ఆవు పాలలోని ఏ2 ప్రోటీన్, పోషక విలువలు, జీర్ణక్రియలో దాని పాత్ర గురించి వివరించారు. అలాగే గోమూత్రంలోని క్యాన్సర్ వంటి వ్యాధులపై జరుగుతున్న పరిశోధనల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, లలిత్ కుమార్, రాజు, రాజేష్, సరస్వతి, పాల్గొన్నారు.

ఓటరు నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

ప్రజాపక్షం/దేవరుప్పుల: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పిలుపునిచ్చారు. నవంబర్ 06 చివరి తేదీ కావడంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు సమన్వయంతో పనిచేసి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ చింత రవి కోరారు. ఈ మేరకు విద్యుత్ శాఖ ఏఈ నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అదనపు విద్యుత్ స్తంబాలు ఏర్పాటుచేయడంతోపాటు లూజ్ వైర్లు, ఇళ్లపై నుండి వెళుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ నర్సయ్య పాల్గొన్నారు.

పట్టభద్రులు బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలి



ప్రజాపక్షం/రాయపర్తి: రాబోయే ఎంఎల్సి ఎన్నికలలో పట్టభద్రులు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పలువురు పట్టభద్రుల ఇళ్లకు వెళ్ళిన స్వయంగా ఆన్‌లైన్ ద్వారా ఓటు నమోదు ప్రక్రియను ఈ సందర్భంగా వారు పట్టభద్రుల ఎంఎల్సి ఓటరు నమోదు గడువు ముగియనున్న నేపథ్యంలో స్వయంగా దగ్గరుండి ఆన్‌లైన్ ద్వారా ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 6 వరకు అర్హులైన ప్రతి పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునావత్ నర్సింహా నాయక్, జీనుగు అనిమిరెడ్డి, పూస మధుకర్, కర్ర రవీందర్ రెడ్డి, లేతాకుల రంగారెడ్డి, గారే నర్సయ్య, ఐత రాంచందర్, తాళ్లపల్లి సంతోష్, భూక్య బద్రు నాయక్, చిలువేరు సాయిగౌడ్, పుల్లా ఎల్లగౌడ్, చందు మల్లేష్, గారే యాకూబ్, గారే విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ నిర్వాహకులపై కలెక్టర్‌కు వినతి



ప్రజాపక్షం/ కమలాపూర్: కమలాపూర్ మండలం ఖీంపల్లి గ్రామంలోని సంజీవిని వాటర్ ప్లాంట్ గత 16 సంవత్సరాల నుంచి ఆ ప్లాంట్ నిర్వాహకులు ఆదాయం, వ్యయంకు సంబంధించిన వివరాలను గ్రామస్థులకు తెలుపకుండా వచ్చినటువంటి సొమ్మును కాజేశారని, నిర్వాహకులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ తో పాటు మండల అభివృద్ధి గుండె బాబు కు వినతి పత్రాన్ని అందించినట్లు గ్రామ ఉప సర్పంచ్ మునిగే రాజుతో పాటు గ్రామానికి చెందిన బి. రమేష్, సతీష్, కార్తీక్, భిక్షపతి, కుమారస్వామి, శ్రీనివాస్, నరేష్, ఓదెలు, అశోక్ రెడ్డి పలువురు వినతి పత్రంలో పేర్కొన్నారు. వాటర్ ప్లాంట్ నిర్వాహకులు మిల్కూరి వినోద్ రెడ్డి, బండ మొగిలి అనే ఇద్దరు వ్యక్తులు నీటి విక్రయ రూపంలో నెలకి సుమారు 15వేల వరకు ఆదాయం వస్తుందని, 16 సంవత్సరాల కాలంలో సుమారు రూ. 28 లక్షలు వచ్చి ఉంటాయని, అట్టి ఆదాయానికి సంబంధించి లెక్కలు చూపకుండా గ్రామపంచాయతి విద్యుత్ బిల్లులను చెల్లించకుండా డబ్బులు వాడుకుంటున్నారని, ఈ విషయంపై కలెక్టర్, మండల అభివృద్ధి అధికారి గుండె బాబు ప్లాంట్ నిర్వాహకులపై పూర్తి విచారణ జరిపి గ్రామ ప్రజల కోరిక మేరకు వచ్చిన ఆదాయ, వ్యయం లెక్కలను ప్రజలకు వివరించే విధంగా తగు ఆదేశాలు జారీ చేసి దుర్వినియోగానికి పాల్పడ్డ బాధ్యుల నుంచి సొమ్ము రికవరి చేస్తూ భవిష్యత్తులో సమస్యలకు తావు లేకుండా ప్లాంట్ నిర్వాహణ జరిగే విధంగా సృష్టత కల్పించాలని గ్రామస్థులు కోరారు.

రగ్బీ క్రీడా పోటీలకు ఎంపికైన గీతాంజలి విద్యార్థినులు



ప్రజాపక్షం/నర్సంపేట : తెలంగాణ రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4,5వ తేదీలలో సంగారెడ్డి జిల్లాలోని వోక్సిన్ యూనివర్సిటీలో జరిగే అస్మిత తెలంగాణ రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడా పోటీలకు గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థినిలు మద్దుకూరి గాయత్రి, బానోతు శ్వీశ్వీక, మేడబోయిన హర్షిత, ఎల్లందుల వెన్నెల, మందాల స్నిగ్ధలు ఎంపికయ్యారు. సోమవారం ఆ విద్యార్థులను గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్, వ్యవస్థాపకులు డాక్టర్ వేములపల్లి సుబ్బారావు వర్చువల్ గా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అస్మిత క్రీడలు అనేవి బాలికలను, మహిళలను క్రీడారంగంలో అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో కేంద్ర,తెలంగాణ రాష్ట్ర స్థాయి అస్మిత రగ్బీ క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థినిలు క్రమశిక్షణతో ఉత్తమ ప్రతిభ కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి డిజి స్కూల్ అడ్వైజర్ రంగనాథ్, ప్రిన్సిపాల్ జంగా సింహాద్రి, అకాడమిక్ డీన్ గంధం స్వాతి దేవేందర్, హెచ్ఆర్ రాయబోన్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు యాట రవికుమార్ ముదిరాజ్, వర్స అఖిల, ఉదయ్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

నరకాసుర వధ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలి



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: ఈ నెల 6న ఉర్సు గుట్ట రంగలీల మైదానంలో నిర్వహించనున్న నరకాసుర వధ కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్లి రవి కోరారు. ఈ మేరకు సోమవారం గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ కమిషనర్ టి వెంకన్నను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నరకాసుర వధ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. రంగలీల ఉర్సుగుట్ట మైదానంలో 58 అడుగుల ఎత్తైన నరకాసురుడి ప్రతిమను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా బాణసంచా పేలుళ్లు, సాంస్కృతిక ప్రదర్శనలు రాత్రి 9గంటల వరకు ఉంటాయని పేర్కొన్నారు. వేడుకలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నందున అవసరమైన ఏర్పాట్లు చేయాలని కమిషనర్‌ను కోరారు. అలాగే వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్‌రాజ్‌లను కలిసి ఆహ్వాన పత్రికలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మరుపల్లి గౌతమ్, రామ్మూర్తి, బాల, వనం కుమార్, మోహన్, నరసింహా, రాజు, ఐలేశం, రంజిత్, సదానందం, కోటేశ్వర్, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు కావాలి

ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్..ఖమ్మం..నల్గొండ పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎల్సీ, శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎంఎల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా నర్సంపేట మాజీ ఎంఎల్ఏ, తెలంగాణ ఉద్యమ నాయకుడు స్వర్గీయ పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ సభ్యుడు గట్టిక అజయ్‌కుమార్, జిల్లా న్యాయ స్థానం మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్‌కె అబ్దుల్ నబీ, సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి సరోజన, హరికిషన్, క్లస్టర్ బాధ్యులు, సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎంఎల్సీ ఎన్నికల ఇన్‌చార్జిలు, యువజన, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటను కరువు మండలంగా ప్రకటించాలి



ప్రజాపక్షం/బచ్చన్నపేట: ఎలనినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు పత్తి, మొక్కొజొన్నకు ఎకరాకు రూ.50వేల చొప్పున, వరి పంటకు ఎకరాకు రూ.30వేల చొప్పున పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, మండల నాయకులు అశోక్, బాలరాజు, ఐలయ్య, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు సిఐ అభినందన

ప్రజాపక్షం/చిట్యాల: రాష్ట్ర స్థాయి అండర్ 14 బాలికల వాలీబాల్ పోటీలకు ఎంపికైన జూకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పురంశెట్టి తేజశ్రీని చిట్యాల సిఐ వై సతీష్ అభినందించారు. ఆమెకు శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యేలా కృషి చేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గాజర్ల శ్రీనును ప్రశంసించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలతో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని, వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన మొలుగూరి అభిమార, గౌతం అభిలాషలను కూడా అభినందించారు. ముగ్గురూ పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు వేల్పుల రాజ్‌కుమార్, సర్పంచ్ ఎలగొండ సంధ్యారాణి, తిరుపతి, ఉప సర్పంచ్ మహమ్మద్ అమీర్ సోహెల్, మాజీ ఎంపిటిసి జంబుల చంద్రమౌళి, ప్రధానోపాధ్యాయుడు కృష్ణ, ఉపాధ్యాయులు రాధికారాణి, మమత, ఉమాదేవి, రఫీ, శ్రీనివాస్, రవీందర్, యోగానందాచారి, రామకృష్ణ, భాస్కర్, పాల్గొన్నారు.

ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



ప్రజాపక్షం/ములుగు: ప్రజావాణిలో అందిన ఆర్జీలను పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, ఎం సంపత్‌రావు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. సోమవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ఆర్జీలను సంబంధిత శాఖల వారీగా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కార చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజావాణిలో మొత్తం 20 ఆర్జీలు అందాయి. వీటిలో భూ సమస్యలకు సంబంధించి 8, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఒకటి, ఇతర సమస్యలపై 11 ఆర్జీలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

అప్పుల భారం...రైతు మృతి

ప్రజాపక్షం/బచ్చన్నపేట: వ్యవసాయంలో వరుస పంట నష్టాలు, పెరుగుతున్న అప్పు, ఆర్థిక ఇబ్బందులు ఓ రైతు కుటుంబంలో విషాదాన్ని నింపాయి. అప్పులభారం, అప్పులు ఇచ్చిన వారి వేధింపులతో తన భర్త తీవ్ర మనోవేదనకు గురయ్యాడని భార్య ఫిర్యాదు చేయడంతో మండలంలోని కొన్నె గ్రామలో రైతు మృతి ఘటన చర్చనీయాంశంగా మారింది. గ్రామానికి చెందిన వేముల లక్ష్మణ్‌గౌడ్ సోమవారం మృతిచెందాడు. ఈ ఘటనపై మృతుని భార్య వేముల స్వప్న బచ్చన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం వేముల లక్ష్మణ్ గౌడ్ నాలుగు ఎకరాల సొంత భూమితోపాటు మరో ఆరు ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్న లక్ష్మణ్‌కు వరుస పంట నష్టాలతో అప్పులు పెరిగాయితన భర్త మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలి



ఆర్టిసి అధికారులకు వినతిపత్రం

ప్రజాపక్షం/మనోహరాబాద్: నియోజకవర్గ ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా స్థానిక ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మనోహరాబాద్ మండల బిఆర్ఎస్ నాయకులు సోమవారం నర్సాపూర్ డివిజనల్ మేనేజర్ (డిఎంఒ) రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. చిన్నగోటిముక్ల, గోమారం మీదుగా మనోహరాబాద్ మండలంలోని గౌతోజిగూడ, పర్కిబండ, పోతారం గ్రామాల వరకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో డిపో సూపరింటెండెంట్ లక్ష్మణ్ , పర్కిబండ సర్పంచ్ మోతీభాయి లక్ష్మణ్ సింగ్, ఉప సర్పంచ్ మహేష్, పోతారం మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, మెదక్ జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు పంచమి రేణు కుమార్, మాజీ ఉప సర్పంచ్ వీరేష్ పాల్గొన్నారు.

కాకతీయ కళాతోరణాన్ని సందర్శించిన విద్యార్థులు



చారిత్రక వారసత్వ సంపదపై అవగాహన

ప్రజాపక్షం/వెల్దుర్తి: విద్యార్థులకు చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదపై అవగాహన కల్పించేందుకు పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తికి చెందిన ఏడో తరగతి విద్యార్థులు కాకతీయ కళాతోరణాన్ని సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్షేత్రస్థాయి పర్యటనలో విద్యార్థులు కళాతోరణంలోని శిల్పకళా వైభవాన్ని ఆసక్తిగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్చన, విజయ్ మోహన్, ఖదీర్ పాషా, వెంకట స్వామి, రాము తదితరులు పాల్గొన్నారు.

దండుపల్లిలో బెల్ట్ షాపుల నియంత్రణకు గ్రామస్తుల డిమాండ్



ప్రజాపక్షం/మనోహరాబాద్: మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి గ్రామంలో బెల్ట్ షాపుల నిర్వహణ, కల్తీ మద్యం విక్రయాలపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు కొనసాగుతుండటంతో పాటు, మద్యం ధరల విషయంలోనూ అధికంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు.గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో నియంత్రించి, కల్తీ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో మద్యం విక్రయాలను అరికట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి బెల్ట్ షాపుల నియంత్రణకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మల్లన్న, ఎల్లమ్మ గుడులను రాత్రికి రాత్రే కూల్చివేత

తోట కోల్డ్ పరిశ్రమ ఎదుట గ్రామస్థుల నిరసన



ప్రజాపక్షం/మనోహరాబాద్: దశాబ్దాల చరిత్ర కలిగిన గ్రామ దేవతల ఆలయాలను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తొలగించడంపై ముప్పిరెడ్డిపల్లి గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పరిధిలోని మల్లన్న, ఎల్లమ్మ ఆలయాలను తోట కోల్డ్ పరిశ్రమ యాజమాన్యం రాత్రికి రాత్రే కూల్చివేయడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సుమారు 40 ఏళ్లుగా గ్రామస్థులు ఈ ఆలయాల్లో పూజలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆలయాలు ఉన్న భూమిని టిజిఐఐసి పరిశ్రమల కోసం తీసుకోవడంతో ఆలయాల తరలింపు అంశం తెరపైకి వచ్చింది. ఈ క్రమంలో పరిశ్రమ యాజమాన్యం, గ్రామస్థుల మధ్య చర్చలు జరిగి విగ్రహాలను మరో ప్రాంతానికి తరలించి కొత్త ఆలయాలు నిర్మించేందుకు అంగీకారం కుదిరినట్లు తెలుస్తోంది. అలుగు నీరు ప్రవహించే ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టడంపై కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆలయాల తొలగింపు, అలుగు ఆక్రమణ అంశాలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామస్థుల ఆందోళన విషయం తెలుసుకున్న ఎస్ఐ సుభాష్ గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. గ్రామస్థుల నుంచి వివరాలు సేకరించారు.సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని ముప్పిరెడ్డిపల్లి గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి మాక్ పార్లమెంట్‌లో మెదక్ జిల్లాకు ప్రథమ స్థానం

కలెక్టర్ ప్రతిమా సింగ్



ప్రజాపక్షం/మెదక్: రాష్ట్రస్థాయి మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రథమ స్థానం సాధించడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శంకరంపేట ఆర్ మండలం తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని ఆర్తి చంద్ర ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎంపిక కావడంతో సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆమెను ఘనంగా సత్కరించారు. హైదరాబాద్‌లోని ఎస్సీ ఇఆర్టీ గోదావరి ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 33 జిల్లాల నుంచి 66 మంది విద్యార్థులు పాల్గొనగా, ఆర్తి చంద్ర డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరించి అద్భుత ప్రతిభ కనబరిచిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ మదన్మోహన్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆర్తి చంద్రతో పాటు గైడ్ టీచర్ లింగమయ్య, పాఠశాల ప్రిన్సిపాల్, సహకరించిన సోషల్ ఫోరం బాధ్యులు నర్సింలు, రవిబాబులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, ఏఎంఒ సుదర్శన్ మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్సాపూర్ మండలంను

కరూర్ మండలంగా ప్రకటించడంలో ప్రభుత్వం విఫలం

ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ మండలంను కరూర్ మండలం గా ప్రకటించడంలో ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఏ సోమవారం మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ పెద్ద చింతకుంట కాజీపేట్, పిల్లిగుండ్ల తాండ రామచంద్రాపూర్, ఆవంచ, ఎల్లాపూర్ మాడాపూర్ తదితర గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 35 ఉన్న మనోరబాద్ మండలాన్ని కరవ మండలంగా ప్రకటించి అంతకంటే ఎక్కువ శాతం ఉన్న నర్సాపూర్ చిలిపిచెడ్, కౌడిపల్లి, మండలాలను ఎందుకు కరువు మండలం గా ప్రకటించ డంలెదని ప్రశ్నించారు. కాబట్టి అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు అదే విధంగా దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. వర్షాలు సరిగా కురువకపోవడంతో రైతులు పంట నష్టపోయారని, ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధాన్యాన్ని వేరే రాష్ట్రాలకు తరలిస్తే ప్రజలకు బియ్యం దొరకాయ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్, ఎంపీడీవో భారతి, ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీఓ, సర్పంచుల సంఘం అధ్యక్షులు మధుకర్ రెడ్డి, సర్పంచులు పద్మ ధారా సింగ్, తుల్చమ్మ భిక్షపతి, సుధాకర్, నర్సింలు, కరుణాకర్, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెహందీ డిజైనింగ్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

ప్రజాపక్షం/మెదక్: మెదక్ మిల్లీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గతంలో ఉచిత టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయగా, అదే సేవలను కొనసాగిస్తూ తొలిసారిగా ఉచిత మెహందీ డిజైనింగ్ ట్రైనింగ్ సెంటర్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు డాక్టర్ ఒమర్ ఖాన్, ముఫ్తీ మహమ్మద్ సాబిర్ అలీ, సయ్యద్ సాదత్ అలీ జకీ, సయ్యద్ గఫార్ అహ్మద్ నియాజీ, మహమ్మద్ రియాజుద్దీన్ జర్నలిస్ట్, మహమ్మద్ అబ్బాస్, మహమ్మద్ సద్దాం, మహమ్మద్ అబ్దుల్ రవూఫ్, సిద్దిఖ్ మొహియుద్దీన్, మహమ్మద్ అఫ్సే, సానియా, సమీరా తదితరులు మాట్లాడుతూ మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే అసోసియేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



నాణ్యమైన ధాన్యంతోనే మద్దతు ధరకు భరోసా



ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట: పెద్ద శంకరంపేట మండలంలో 2026–27 వానాకాలం సీజన్‌లో 11,700 ఎకరాల్లో వరి సాగు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ తెలిపారు. మండలంలోని కమలాపురం గ్రామంలో వరి కోత యంత్రం పనితీరును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోత సమయంలో రైతులు, కోత యంత్రాల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సాధారణ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,441, గ్రేడ్‌ఎ సన్న వడ్లకు రూ.2,461 మద్దతు ధరతో పాటు ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తుందని, అర్హత కలిగిన సన్న వడ్లకు మొత్తం రూ.2,961 వరకు లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వినీత్ కుమార్ పాల్గొన్నారు.

అమ్మాయిల ఫోటోలతో అసభ్యకర మార్ఫింగ్..!

యువకుడిపై కేసు నమోదు

ప్రజాపక్షం/రామాయంపేట: సెల్‌ఫోన్‌లో అమ్మాయిల ఫోటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేస్తున్న ఓ యువకుడిని స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈసంఘటన రామాయంపేట పట్టణంలో సోమవారం వెలుగు చూసింది. పట్టణానికి చెందిన సార్ల స్వామి అనే యువకుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

జాబ్ కార్డ్ లిస్ట్‌లో పేర్లు లేవు.. పనిచేసేది ఎలా..?

ప్రజాపక్షం/పావన్నపేట: కరువు వేళ ఉపాధి పనులు చేద్దామంటే జాబ్ కార్డులో పేర్లు కనిపించడం లేదని డాక్యా తండా సర్పంచ్ నవ్య సోమవారం పావన్నపేట ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. డాక్యా, ధంజ్యా, రాజ్యా, పొంలా తండాల్లో కలిసి 1069 జాబ్ కార్డులు ఉండేవన్నారు. కాగా గత నాలుగేళ్ల నుండి 290 పేర్లు మాత్రమే కనిపిస్తున్నాయని అన్నారు. దీంతో వీబీజీ రాం పథకం క్రింద పనులు చేయలేక పోతున్నారని వాపోయారు. సుమారు 790 మంది గిరిజనుల పేర్లు జాబ్ కార్డు లిస్టులో కనిపించడం లేదని అన్నారు. ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంత నిర్మించుకోవాలని అధికారులు చెబుతున్నారని, మరి కార్డులో పేర్లు లేనిది ఎలా నిర్మించుకోవాలంటు ఎంపిడిఒను ప్రశ్నించారు. ఈ విషయమై యేళ్ల తరబడి అధికారులు చుట్టూ తిరుగుతున్నా, పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి, అర్హులందరి పేర్లు జాబ్ కార్డులో ఉండేలా చర్యలు తీసుకొని, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ చిన్నవర్తన్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

మెదక్ జిల్లా ఎస్పి శ్రీనివాసరావు



ప్రజాపక్షం/మెదక్: ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరి పి బాధితులకు సత్వర న్యాయ ం అందించాలని జిల్లా ఎస్పి డి.వి. శ్రీనివాస రావు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. భూ వివాదా లు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం చర్య లు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా విచారణ పురోగతిని బాధితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని, పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని ఎస్పీ స్పష్టం చేశారు.

రేగోడు మండలాన్ని కరువు మండల్‌గా ప్రకటించాలి

టిఆర్ఎస్ నాయకులు ప్రజావాణిలో వినతిపత్రం

ప్రజాపక్షం/రేగోడు: వర్షాలు లేక వ్యవసాయ భూములు సాగు చేయలేదని పంటలు ఎండిపోయాయని అధికారులు కరువు మండలంగా ప్రకటించాలని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చయ్య ప్రధాన కార్యదర్శి రమేష్ అన్నారు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కరువు మండలంగా ప్రకటించాలని టిఆర్ఎస్ నాయకులు ఎంపీడీవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. సంగారెడ్డి జిల్లాలో 28 మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించినప్పటికీ మెదక్ జిల్లాలో ఒకే మండలాన్ని ప్రకటించడం ఏమిటని అన్నారు పక్క మండలాలు కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ రేగోడును ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని మంత్రి నియోజకవర్గంలోని మూడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ సర్పంచ్లు అమరసింహారెడ్డి సురేందర్ నాయకులు రాచోటి సుభాష్ గురునాథ్ రెడ్డి వీరారెడ్డి నరసింహులు గోపాలకృష్ణ నాగరాజ్ కిష్టయ్య తదితరులు ఉన్నారు

రోడ్డుపై స్క్రాప్ వాహనాల బీభత్సం

పంక్చర్లతో వాహనదారుల అవస్థలు

పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం



ప్రజాపక్షం/మనోహరాబాద్: పరిశ్రమకు స్క్రాప్ తరలించే భారీ వాహనాల కారణంగా రహదారిపై ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వందలాది భారీ వాహనాలు స్క్రాప్ లోడుతో రాకపోకలు సాగిస్తుండటంతో వాటి నుంచి ఇనుప ముక్కలు,ఇతర వ్యర్థాలు రోడ్డుపై పడుతున్నాయి. దీంతో అటుగా వెళ్లే వాహనాల టైర్లు పంక్చర్లు కావడంతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు.సమీపంలో పంక్చర్ షాపులు అందుబాటులో లేకపోవడంతో వాహనాలను కిలోమీటర్ల మేర తోసుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ క్రమంలో రోడ్డుపై ఇనుప వ్యర్థాలు పడుతుండటంతో దండుపల్లి నుంచి గజ్వేల్ వరకు ప్రయాణించే వాహనదారుల టైర్లు తరచూ పాడవుతున్నాయి. మరోవైపు భారీ వాహనాల రాకపోకలతో దుమ్ము, ధూళి విపరీతంగా వ్యాపిస్తోంది. దీంతో రహదారి పరిసరాల్లోని హోటళ్లు, దుకాణాలు, కూరగాయల మార్కెట్లు దుమ్ముతో నిండిపోతున్నాయి. స్థానిక ప్రజలు కాలుష్యం బారినపడి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ఆవేదన వ్యక్తం చేసినా సంబంధిత యాజమాన్యం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో సోమవారం ఉదయం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు.

వరికి ప్రత్యామ్నాయంగా పంట మార్పిడి చేపట్టాలి

వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్

ప్రజాపక్షం/రామాయంపేట: రైతులు యాసంగి సీజన్‌లో వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలైన పప్పుధాన్యాలు, నూనెగింజల పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ సూచించారు. సోమవారం రామాయంపేట రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి సీజన్‌లో ఒకే రకమైన పంటను సాగుచేయడం వల్ల భూసారం తగ్గే అవకాశం ఉందని, అందువల్ల రైతులు పంట మార్పిడిలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నేల పరీక్షల ఆధారంగానే ఎరువులను వినియోగించాలని, అవసరానికి మించి రసాయన ఎరువులు వాడకుండా సమతుల్య ఎరువుల యాజమాన్యాన్ని పాటించాలని వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని, పంట అవశేషాలను తగులబెట్టకుండా వాటిని వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈవో సందీప్, ఆత్మా సిబ్బందితో పాటు తదితరులు ఉన్నారు.

ఇంధన పొదుపు పర్యావరణ పరరక్షణపై బ్రిక్స్ వారోత్సవాలు

అదనపు కలెక్టర్ సంగీత



ప్రజాపక్షం /సంగారెడ్డి : ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రానున్న రోజుల్లో ఇందన వనరులు వినియోగంలో పొదుపు పాటిస్తూ విద్యుత్ సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ సంగీత సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టిఇఆర్ ఇడిసిఒ సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మిషన్ లైఫ్, పర్యావరణ పరిరక్షణ ,ఇందన పొదుపు పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంగీత వివిధ శాఖల అదికారులతో కలిసి ఇందన పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు , ఉష్ణోగ్రతలు, పెరిగే అవకాశాలు దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ఇంధన వినియోగంలో పొదుపు పాటించాలని సూచించారు. అవసరం లేప్పుడు విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు ఇతర విద్యుత్ ఉపకరణాలను నిలిపిచేయాలని విద్యుత్ ఆదా చేసి అధిక సామర్థ్యం కలిగిన ఉపకరణాలను వినియోగించాలని సూచించారు. బ్రిక్స్ సుస్థిర జీవన శైలీ వారోత్సవాల్లో బిఎస్ఎల్‌డబ్ల్యు బాగంగా నవంబర్ 1 నుంచి 7వ తేది వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా ఇంధన పరిరక్షణ పర్యావరణ భాద్యతయుత , జీవనశైలీ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు టీజిఆర్ సిఓ జిల్లా మేనేజర్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి జిసిఇఒ జానకి రెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ డిడి అఖిలేష్, రెడ్డి, జిల్లా బిసి సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలిత దేవి, డిఏ హెచ్ వసతకుమారి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు పారిశుద్ధ్యంలో నవశకం

12 కోట్లతో నూతన వాహనాలు

మైత్రి మైదానంలో ప్రారంబించిన ఎమ్మెల్యే జిఎంఆర్



ప్రజాపక్షం/పటాన్‌చెరు: పటాన్‌చెరు నియోజవకవర్గ పారిశుద్ధ్య నిర్వహణలో నవశకానికి నాంది పలికారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తోషిభా పరిశ్రమ సిఎస్ ఆర్ నిధులు 12 కోట్ల రూపాయలతో కొనుగోలు చేసిన పారిశుద్ధ్యం వాహనాలను సోమవారం పటాన్‌చెరు మైత్రి మైదానం వేదికగా ప్రారంభించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తోషిభా హెచ్ ఆర్ డైరెక్టర్ మారు మోటో చేతుల మీదుగా తొలి విడతలో 5 స్వీపింగ్ మిషన్లు, 5 టిప్పర్లను జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ హాయంలో 2014 –2023 వరకు పటాన్‌చెరు నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధి తో వందల కొద్ది కొత్త కాలనీలు, ఏర్పడ్డాయని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య సేవలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ వాహనాలను కోనుగోలు చేశామన్నారు. మొత్తం 10 స్వీపింగ్ మిషన్లు, 10 టిప్పర్లు, కొనుగోలు చేయగా తొలి విడతలో అమిన్‌పూర్ సర్కిల్‌కు 3 మిషన్లు, పటానన్‌చెరు సర్కిల్‌కు 2 మిషన్లు, ,2టిప్పర్లు, కేటాయించామన్నారు.పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా పారిశుద్య సిబ్బందిని తక్షణమే పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

అతిథులు ప్రసంగాలు :

తోషిబా ఎండి మోరు మోటో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో బాగస్వాములు కావడం గర్వంగా ఉందన్నారు. జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవ ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు డిప్యూటి కమీషనర్ కావ్య, అమీన్‌పూర్ డి ప్యూటీ కమిషనర్ లలిత శ్రావణి, తోషిభా , రామకృష్ణ, మా జీ కార్పోరేటర్లు, అంజయ్య, కుమార్ యాదవ్,సింధూ రె డ్డి, మాజీ చైర్మేన్ పాండురంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల అక్రమ తరలింపుపై తేన ఫిర్యాదు



ప్రజాపక్షం/రాంచంద్రాపురం : తెల్లాపూర్ అక్రమ భూగర్భ జలాల వెలికితీతకు అడ్డుకట్ట వేసేందుకు హైడ్రా రెవన్యూ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. తెల్లాపూర్ పరిధిలో అనుమతులు లేకుండా భూగర్భ జలాలను వెలికితీసి ట్యాంకర్ల ద్వారా తరలిస్తున్నారు. ఫిర్యాదుల నేపథ్యంలో సోమవారం పలు ప్రాంతంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా నీటిని వెలికితీసేందుకు ఏర్పాటు చేసిన బోర్‌వెల్ పాయింట్లను స్వాదీనం చేసుకున్నారు. తెల్లాపూర్ సైబర్ హుడ్ అసోసియేషన్ తరపున అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు రెండు రోజులుగా అర్ధ రాత్రి వరకు స్థానిక నివాసితులు, రోడ్లపైకి వచ్చి నిరసన చేపట్టారు. దీంతో స్పందించిన అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి అక్రమ నీటి వెలికితీత కేంద్రాలపై చర్యలు చేపట్టారు. అ అయితే కొన్ని కేంద్రాలపై చర్యలు తీసుకోవడంతో సమస్య పరిష్కారం కాదని తెల్లాపూర్ పరిధిలోని అన్ని అక్రమ బోర్‌వెల్, పాయింట్లను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని కోరారు. అక్రమ నీటి వ్యాపారానికి పాల్పడుతున్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేలాది కుటుంబాలు నివసిస్తున్న తెల్లాపూర్‌లో భూగర్భ జలాలను విచ్చలవిడిగా తోడేస్తే భవిష్యత్తులో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సమగ్ర చర్యలు చేపట్టి భూగర్భ జలాల పరిరక్షణకు ప్రాదాన్యత ఇవ్వాలని కోరుతున్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం లబించే వరకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తామని తేనా స్పష్టం చేసింది.

షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు



ప్రజాపక్షం/పటాన్‌చెరు: పటాన్‌చెరు నియోజకవర్గంలోని పటాన్‌చెరు బ్రాంచ్ కర్దనూరు గ్రామం బ్రాంచ్ శిశు విహార్ హైస్కూల్‌లో సైబారాబాద్ పోలీసు షీటీం సబ్ ఇన్సెపెక్టర్ శ్యాంసుందర్ విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్కూల్ చైర్మన్ అనిల్ కృష్ణ పిళ్లై ప్రధానోపాధ్యాయురాలు బినా పిళ్లై ఎస్ ఐ శ్యాంసుందర్ ను ఘనంగా శాలువాతో సన్మానించి సాధారణంగా ఆహ్వానించారు. ఆపద సమయంలో ,గుర్తు తెలియని వ్యక్తులు ఇబ్బందులు ఎదురైనప్పుడు విద్యార్థినుల ఏవిధంగా ధైర్యంగా ఎదుర్కొని తప్పించుకోవాలో ఎస్ఐ వివరించారు. షీటీం నంబర్ బాలికలు, మహిళలు ఎటువంటి వేదింపులకైనా గురైతే వెంటనే 8712663679 నంబర్ పోన్ చేసి షీటీం సేవలను వినియోగించుకోవాలని సూచించారు. భద్రతా జాగ్రత్తలు ఏలా తీసుకోవాలి బంధువులైన ,బయటి వారైనా ఎవరైనా అసభ్యంగా వెంటనే తల్లిదండ్రులకు ,ఉపాద్యాయులకు స్నేహితులకు తెలిపాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ అనిల్ కృష్ణ ప్రధానోపాధ్యాయురాలు, బినా ఉపాధ్యాయులు ,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి



ప్రజాపక్షం /సంగారెడ్డి : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని పెండింగ్ దరఖాస్తుల విషయంలో అధికారులు అలసత్వం వహించరాదని అదనపు కలెక్టర్ సంగీత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 68 దరఖాస్తులు అందాయి. వీటిలో సంగారెడ్డి 21, నారాయణ ఖేడ్ 3, సంగారెడ్డి కలెక్టరేట్‌లో 42 దరఖాస్తులు వచ్చాయి. అందోల్ డివిజన్ కు ఏలాంటి వినతులు అందలేదని అధికారులు వెల్లడించారు. వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ప్రజావాణికి సంబందించిన పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించేలా సంబందిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ జానకిరెడ్డి, సోషల్ వెల్ఫేర్ ,డిడి అఖిలేష్‌రెడ్డి, జిల్లా బి.సి సంక్షేమాధికారి జగదీష్, జిల్లా సంక్షేమాదికారిణి లలితా కుమారి జిల్లా వైద్యాధికారిణి లలితదేవి, డిఏహెచ్ఓ వసంతకుమారి , డిఎల్ఎస్ఏ అడ్వోకేట్, వివిధ శాఖల అదికారులు పాల్గొన్నారు.

కొత్తగా బోర్లు, చెరువులు తవ్వితే కఠిన చర్యలు

తహసీల్దార్ అశోక్



ప్రజాపక్షం/కొండాపూర్ : అనుమతులు లేకుండా కొత్తగా బోర్లు చెరువులను తవ్వితే కఠిన చర్యలు తీసుకుంటామని కొండాపూర్ తహసీల్దార్ అశోక్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని ఆర్ఐలు ,జిపిఓలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా నిబందనలకు విరుద్ధంగా కొత్త బోర్లు తవ్వుతున్నట్లు గుర్తిస్తే వాల్టా చట్టం ప్రకారం వాటిని స్వాధీనం చేసుకోవాలని స్పష్టం చేశారు. నీటి వనరుల పరిరక్షణకు అధికారులు బాద్యతా యుతంగా వ్యవహరించాలని ఆదేశాల అమలులో ఏలాంటి నిర్లక్ష్యం వహించినా తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అశోక్ హెచ్చరించారు.

పాశమైలారం టీజిఐఐసి హరితహారం పార్క్ భూమిని పరిరక్షించాలి

మొహమ్మద్ నిజామోద్దీన్ బాబా



ప్రజాపక్షం /పటాన్‌చెరు :పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో 10 ఎకరాల టిజిఐఐసి హరితహారం పార్క్ భూమిని పరిరక్షించాలని కోరుతూ ఇస్నాపూర్ మున్సిపాలిటీ కో ఆప్షన్ మెంబర్ మొహమ్మద్ నిజాముద్దీన్ బాబా జిల్లా స్థాయి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. 2015 లో తెలంగాణ హరతహారం కార్యక్రమం ప్రారంభమైన సమయంలో పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో 10 ఎకరాల భూమిని పార్క్ కోసం కేటాయించారు. ఈ ప్రదేశంలో అప్పటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మొక్క నాటి హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం పార్క్ భూమిలో కొంత బాగం అక్రమణకు గురైనట్లు అలాగే పార్క్ భూమి మీదుగా రహదారి నిర్మాణం జరిగినట్లు పేర్కొంటూ దీనిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవ పరిస్థితి నిర్దారించాలని నిజాముద్దీన్ బాబా కోరారు. పార్క్ భూమికి సంబందించిన సర్వే నంబర్లు, విస్తిర్ణం ,హద్దులు, టిజి ఐఐసి ఆమోదించిన లే అవుట్ తదతర రికార్డులు పరిశీలించి రెవెన్యూ ,టీజీఐఐసి అధికారులతో సంయక్త సర్వే నిర్వహించాలని ప్రజావాణి ద్వారా కోరారు. అనధికార ఆక్రమణ లేదా రహదారి నిర్మాణం ఉన్నట్లు నిర్దారణ అయితే నిబందనలు ప్రకారం చర్యలు తీసుకుని పార్క్ భూమిని ప్రజాప్రయోజనం కోసం పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఆక్రమణలకు అవకాశం లేకుండా పార్క్ భూమికి స్పష్టమైన హద్దులు సర్వే రాళ్లు పెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

సిద్దిపేట రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాపక్షం/ సిద్దిపేట: సిద్దిపేట జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన మేనేజింగ్ కమిటీ సభ్యులు సోమవారం ఐడిఓసి లోని అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా సొసైటీ చైర్మన్‌గా డాక్టర్ ఆకుల నరేష్ బాబు, వైస్ చైర్మన్‌గా డాక్టర్ బండారి విష్ణుకాంత్, ట్రెజరర్‌గా కస్తూరి భూమిరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడిగా ఐత బాలరాజేశం ప్రమాణం చేశారు.అదేవిధంగా మేనేజింగ్ కమిటీ సభ్యులుగా పన్యాల మహేందర్ రెడ్డి, బుర్ర తిరుపతి, కనపర్తి సత్యనారాయణ, ఐత్తుల శివాజీ గణేష్, రాచకట్ల ఈశ్వర్, దేశబోయిని నరసింహులు, కానమైన ఏగొండ, వల్ల కొండ రాజేశ్వర్, కంజర్ల రాజేష్, సిలివేరి కనకరాములు, దొంతుల వీరేశం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ చేతుల మీదుగా ఎన్నికైన సభ్యులకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ రాజ్‌కుమార్, ఎన్నికల అధికారి ఏ. నాగేశ్వరరావు, సహాయ ఎన్నికల అధికారులు ఎల్. రాజశేఖర్ వర్మ, సిహెచ్. రేఖ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత..

ప్రతి చుక్కా ఒడిసిపట్టాలి

సర్పంచ్ పద్మ ఆంజనేయులు

ప్రజాపక్షం/కొమురవెల్లి: ఎల్ నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తే అవకాశాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని కొమురవెల్లి గ్రామ సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత నిర్మించుకోవడంతో పాటు, వ్యవసాయ పొలాల్లోనూ వర్షపు నీటిని ఒడిసిపట్టే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వర్షపు నీరు వృథాగా పోకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకుంటే భూగర్భ జలమట్టాలు పెరిగి భవిష్యత్తులో నీటి సమస్యను కొంతవరకు అధిగమించవచ్చని తెలిపారు. ఇంటి అవసరాలకు, వ్యవసాయానికి నీటిని అవసరమైన మేరకే వినియోగించాలని, ఎక్కడా నీటిని వృథా చేయవద్దని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చిలుక, కనుణాకర్, గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

సిద్దిపేట అర్బన్,రూరల్ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి.

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు, కరువు పరిస్థితులను పరిశీలించి సిద్దిపేట అర్బన్, రూరల్ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని సిద్ధిపేట బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సిద్దిపేట అర్బన్,రూరల్ మండలాల ప్రజావాణిలో సోమవారం అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రెండు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,సిద్దిపేట అర్బన్,రూరల్ మండలాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

ప్రజాపక్షం/గజ్వేల్: తలాపున సాగునీరు ఉన్నప్పటికీ పంట పొలాలకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. గజ్వేల్ నియోజకవర్గంను కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్‌తో పాటు రాష్ట్రంలో రైతులు తీవ్ర దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అయితే ఎల్‌నినో తెచ్చిన కరువు కాదనీ సిఎం రేవంత్ రెడ్డి తీసుకు వచ్చిన కరువని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ సాగుకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకపోగా, మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి సాగునీరు అందిస్తే పంటల దిగుబడి వచ్చేదని పేర్కొన్నారు. అయితే తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న



రైతులను ఆదుకునేందుకు పత్తి, వరి పంటలకు ఎకరాకు రూ 3వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, మండలాల బాధ్యులు బెండ మధు, నూనె కుమార్ యాదవ్, ర్యాగళ్ల దుర్గయ్య, కౌన్సిలర్లు, నేతలు ఆకుల దేవేందర్, శ్రీనివాస్ గుప్త, మద్ది రాజిరెడ్డి, శివ కుమార్, దయాకర్ రెడ్డి, గడియారం చారి, రమేష్ గౌడ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషిచేస్తా.. నూతన ఎంఇఒ కోటయ్య

ధూల్మిట్ట మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతల స్వీకరణ

ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట: ధూల్మిట్ట మండల నూతన విద్యాశాఖ అధికారిగా (ఎంఈఓ) పి.కోటయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు కోటయ్యను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ధూల్మిట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కాంప్లెక్స్ ఎచ్ఎంగా, మండల విద్యాశాఖ అధికారిగా ఉన్న అనుముల కర్ణాకర్ రెడ్డి అక్టోబర్ 31 శనివారంతో పదవి విరమణతో కాలీ అయిన మండల విద్యాశాఖ అధికారి పోస్టులో, కూటిగల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉన్న కోటయ్య ఇంచార్జ్ ఎంఈవోగా



బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ధూల్మిట్ట మండల నూతన విద్యాశాఖ అధికారి కోటయ్య మాట్లాడుతూ, ధూల్మిట్ట మండల విద్యాభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ధూల్మిట్ట పాఠశాల ఉపాధ్యాయుల బృందంతో పాటుగా, ఈ సందర్భంగా మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కొలుపుల రాములు, డి.కిష్టయ్య, వి.శ్రీనివాస్ రెడ్డి, జి. సురేందర్ రెడ్డి, కాళీ రవి, శరత్ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి

ప్రజాపక్షం/ సిద్దిపేట : కరువు పరిస్థితులతో రైతులు, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో వారికి అండగా నిలవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ, పంటలు వేయొద్దంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, మాజీ సూడా చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ లు మాణిక్య రెడ్డి, జాప శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు గుండు భూపేష్, కామని శ్రీనివాస్ సారయ్య, సోమిరెడ్డి, కోల రమేష్ లు తీవ్రస్థాయిలో విమర్శించారు... ప్రజల కష్టాలను పట్టించుకోకుండా పాలన సాగించడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు... కాళేశ్వరానికి మళ్ళించాల్సిన నీళ్లను ఆంధ్రకు మళ్ళిస్తూ తెలంగాణను ఎడారిలో మార్చేందుకు కుట్రలు పన్నుతున్నాడని విమర్శించారు. సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలతో పాటు జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వెంటనే కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల్లో పేద కుటుంబాలకు ఉపాధి, రైతులకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అలాగే కోసిన పంటలకు వెంటనే మార్కెట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కరువు ప్రాంతాల ప్రకటనతో పాటు రైతులకు పంట నష్టపరిహారం, పేద కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని డిమాండ్ చేశారు... ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు చేపట్టక పోతే ప్రజలు , రైతుల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా బిజిపి మహా పాదయాత్ర

ప్రజాపక్షం/కొమురవెల్లి: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) పై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజల్లో ఎండగట్టి, వాస్తవాలను వివరించాలనే లక్ష్యంతో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పాదయాత్రకు కొమురవెల్లి మండల బీజేపీ నాయకులు తరలివెళ్లారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ మద్దతు ప్రకటించారు. SIR ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టి వాస్తవాలను ప్రజలకు తెలియజేయడమే తమ లక్ష్యమని బీజేపీ మండల నాయకులు పేర్కొన్నారు. దుష్ప్రచారానికి సమాధానం ప్రజా చైతన్యం.. ప్రజాస్వామ్య పరిరక్షణే మా లక్ష్యం అని వారు నినదించారు.



మళ్ళీ కెసిఆర్ రావాలి–కాళేశ్వరం జలాలతో తెలంగాణ కళకళలాడాలి

మెడిగడ్డ నుండి కొండపోచమ్మ వరకు సైకిల్ యాత్ర...

ప్రజాపక్షం/ సిద్దిపేట : కెసిఆర్ సిఎం కావాలని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు నీటిని విడుదల చేయాలని కోరుతు పెద్దపల్లి నుండి కొంతమంది యువకులు 400 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా సైకిల్ యాత్ర సిద్దిపేట కు చేరడంతో సిద్దిపేట మాజీ చైర్మన్ రాజనర్సు, సుడా మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెడిగడ్డ పగుళ్ళు కాంగ్రెస్ వాళ్ళు చేసిన కుట్రే అన్నారు. ఎలొనినో వస్తుందని తెలిసిన ముఖ్య మంత్రి నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నదని మండిపడ్డారు. రైతులకు నీళ్ల లేక ఇబ్బంది పడుతుంటే కాళేశ్వరం ప్రాజెక్ట్ మీదగడ్డ పిల్లర్స్ రిపేర్ చేయక కావాలని కక్ష సాధింపుకు పాల్పడుతున్నాడన్నారు. రైతుల కోసం లక్షల కోట్లు పెట్టి



ప్రాజెక్టులు కట్టిన వాటిని సరియైన పద్ధతుల్లో వినియోగించకుండా నీటిని విడుదల చేయకుండా ఇబ్బందులు పెట్టడం సిగ్గు చెటన్నారు. ఇప్పటికైన కండ్లు తెరిచి ముఖ్య మంత్రి నీటిని విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొర్తివాడ లక్ష్మణ్, వంగ తిరుమల రెడ్డి, మేర సత్తయ్య, తిరుపతి, రాము, రమేష్ పలువురు పాల్గొన్నారు.

అమ్మాయిలపట్ల గౌరవంగా మెలగాలి

సిద్దిపేట జిల్లా బాలల హక్కుల రక్షణ అధికారి అనిత

ప్రజాపక్షం/చేర్యాల : అమ్మాయిల పట్ల అబ్బాయిలు గౌరవంగా మెలగాలని, వారి హక్కులను గౌరవించాలని సిద్దిపేట జిల్లా బాలల హక్కుల రక్షణ అధికారి అనిత విద్యార్థులకు సూచించారు. అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే పోక్సో చట్ట కింద కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బాలల హక్కుల రక్షణ అధికారి అనిత మాట్లాడుతూ పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడితే పోక్సో చట్టం కింద కఠిన శిక్షలు అమలవుతాయని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



కరాటే పోటీల్లో కొడకండ్ల విద్యార్థుల ప్రతిభ

ఆరుగురు విద్యార్థులకు పతకాలు

ప్రజాపక్షం/గజ్వేల్: హైదరాబాద్‌లోని గోషామహల్ చంద్ర శేఖర్ ఆజాద్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ప్రథమ తెలంగాణ స్టేట్ బుడోకాన్ కరాటే పోటీల్లో సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామానికి చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ కేటగిరీల్లో నిర్వహించిన పోటీల్లో ఆహిల్ తన్వీర్ ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ కైవసం చేసుకోగా, కౌశిక్ ద్వితీయ స్థానం సాధించారు. లోహిత్, రిషితేజ్, రిత్విక్, హర్షిని తృతీయ స్థానాలు సాధించి పతకాలు అందుకున్నారు. డిసెంబర్‌లో ఒడిశాలో జరగనున్న జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్‌కు ఎంపిక కావడం విశేషం. కాగా విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించడంతో పాటు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంపై కెబిఐఎఫ్ చీఫ్ పరమేష్, కోచ్ రమేష్ అభినందనలు తెలిపారు.



కర్షక రత్నం అవార్డుకు జక్కుల కనకయ్య ఎంపిక

నవంబర్ 15న న్యూఢిల్లీలో అవార్డు ప్రదానం

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: వ్యవసాయ రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ, ఆధునిక సాగు పద్ధతులలో అధిక దిగుబడులు సాధించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న ప్రముఖ రైతు జక్కుల కనకయ్య జాతీయ స్థాయి కర్షక రత్నం అవార్డుకు ఎంపికైనట్లు బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్, అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యులు కుంభాల రవీందర్ తెలిపారు. సిద్దిపేటలో మీడియాతో రవీందర్ మాట్లాడుతూ సిద్దిపేట అర్బన్ మండలం బక్రీచెప్యాల గ్రామానికి చెందిన రైతు జక్కుల కనకయ్య గతంలో వివిధ రకాల కూరగాయల పంటలను సాగుచేస్తూ వ్యవసాయ రంగంలో తనదైన గుర్తింపు పొందారన్నారు. ఈ సంధర్భంగా కనకయ్యను అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యులు నెల్లుట్ల నర్సవ్వతో పాటు గ్రామస్థులు,రైతులు,పలువురు అభినందించినట్లు తెలిపారు.